షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక


సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 5 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## చైనాలో హెచ్‌ఎంపీవీ

# వైరస్ వ్యాప్తి

- అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ
- ఇప్పటి వరకు హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదు
- కొవిడ్ మహమ్మారి తర్వాత చైనాలో హ్యూమన్ మెటాన్యూమో వైరస్ కేసులు భారీగా రికార్డువుతున్నాయి.
- జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారంతా సమూహాలకు దూరంగా ఉండాలని సూచన



హైదరాబాద్

చైనాలో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ విస్తరిస్తున్నది. దాంతో పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో జనం చేరుతున్నారు. రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ వైద్యారోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఇప్పటి వరకు - మిగతా3లో



## లోయలో పడిన ఆర్మీ వాహనం

- నలుగురు జవాన్లు మృతి
- మరో ముగ్గురు తీవ్రంగా గాయాలు
- ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది.
- ప్రమాద ఘటనపై అధికారులు విచారణ

## ప్రాంతీయ రింగ్ రోడ్డుపై

# ప్రభుత్వం ఫోకస్

- ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం
- పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలి
- ఇరిగేషన్ అధికారులతో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలి
- ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి



హైదరాబాద్

ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. రీజనల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు రైతులకు వీలైనంత ఎక్కువ మొత్తం పరిహారం వచ్చేలా చూడాలన్నారు. ఆర్ఆర్ఆర్ జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ విధానంలో రహదారుల నిర్మాణం, - మిగతా3లో



## గర్ల్స్ కాలేజీలో

# కెమెరా కలకలం

మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కాలేజీలో దారుణం..

అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్..



## ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి

- ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించండి
- రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయి
- 'నా నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదు
- పంజాబ్ ప్రజల మద్దతు మాకే ఉంది.
- ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

## హైదరాబాదులోని వివిధ డయాగ్నోస్టిక్


# సెంటర్‌లలో పీవైఎల్, పీఓడబ్ల్యు సర్వే







షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 04

హైదరాబాదులోని వివిధ ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు,హాస్పిటల్స్ లో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్)ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ప్రతినిధులు సర్వేలు నిర్వహించారు. పేషంట్ల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో చేయాల్సిన106 రకాల టెస్టులు చేయక పోవడంతో ప్రజలు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా పెరిగాయని, అన్ని డయాగ్నో స్టిక్స్ సెంటర్ లలో అన్ని టెస్టులు అధిక ధరలకే చేస్తున్నారని అన్నారు. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదని స్పష్టంగా తెలుస్తుంది అని అన్నారు అలాగే కొన్ని డయాగ్నస్టిక్ సెంటర్స్ కొన్ని హాస్పిటల్స్, క్లినిక్ సెంటర్ల తో మిలాకతై కమిషన్ దందా చేస్తున్నారని వారు అన్నారు. విజయ డయాగ్నస్టిక్, ఎస్.ఎల్ డయాగ్నోస్టిక్, సుమన్, తపాడియా,మరి కొన్ని చిన్న డయాగ్న స్టిక్ సెంటర్లు సర్వే చేశారు. అన్ని డయాగ్నోస్టిక్ సెంటర్ లలో అధిక ధరలు ఉన్నాయన్నారు. సౌమ్య హాస్పిటల్ లో టెస్టుల పేరుతో దోపిడీకి అడ్డూ అదుపు లేదన్నారు. ఎస్.ఎల్ డయాగ్నస్టిక్ కి కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదన్నారు. పుట్టగొడుగుల్లా గా పుట్టుకొస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్ల పై ప్రభుత్వ నియంత్రణ



ఉండాలని, ఇష్టా రాజ్యంగా టెస్టుల పేరుతో డబ్బులు వసూలు చేసే వాటిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్, పీఓడబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీబాయి, వరలక్ష్మి, పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. రవికుమార్, బి.ఎస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు - మద్యం పట్టివేత

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 04

ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో కిరాణ షాపు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి పేటకు చెందిన అంగూరి బుచ్చయ్య అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తో అతని కిరాణా షాపును తనిఖీ చేయగా అక్రమంగా మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి పేట ఎస్సై రమాకాంత్ తెలిపారు. తన కిరాణా షాపు నే పర్మిట్ రూము గా మార్చి మద్యం విక్రయిస్తున్నాడని తాము చేసిన తనీఖీల్లో రెండు వేల ఏడు వందల విలువ చేసే మద్యం బాటిల్ లు లభించాయని మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని అంగూరి బుచ్చయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## మణిపూర్‌లో తాజా అల్లర్లు

- బాధ్యత నుంచి మోదీ తప్పించుకోలేరన్న ఖర్గే
- బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది
- నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరు
- రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకుపోతోంది

# మణిపూర్‌లో తాజా అల్లర్లు




**న్యూఢిల్లీ:** మణిపూర్ నిరంతరం హింసాత్మక ఘటనలతో రగులుతుండటం వెనుక బీజేపీకి స్వప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. "సరిహద్దు రాష్ట్రం నిరంతరం రగులుతూ ఉండేలా చేయడంలో బీజేపీకి ఏవో స్వప్రయోజనాలు ఉన్నాయి. బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది" అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఖర్గే ఆరోపించారు. మణిపూర్‌లో తాజా హింసాత్మక ఘటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన షేర్ చేశారు.
"నరేంద్ర మోదీ జీ.. మీరు చివరిసారిగా ఓట్లు అడిగేందుకు 2022 జనవరిలో మణిపూర్ వెళ్లారు. 2023 మేలో హింసాత్మక ఘటనలు మొదలయ్యాయి. 600 రోజుల గడిచిపోయాయి. రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకు పోతోందని శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా మీడియా కథనాల్లో వెల్లడవుతోంది. మీ అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రంలో హింసాకాండకు క్షమించమని అడుగుతుంటారు. మీరు రాష్ట్రానికి రాకపోవడాన్ని మాత్రం ఆయన దాటవేస్తుంటారు" అని ఖర్గే అన్నారు. మణిపూర్ విషయంలో బీజేపీ స్వప్రయోజనాలు చూసుకుంటోందని పదేపదే తాము బాధ్యతాయుతంగా చెబుతూ ఉన్నామని ఖర్గే తెలిపారు. మణిపూర్ హింసాకాండలో 250 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారని, 20 నెలలుగా వారు తాత్కాలిక శిబిరాల్లోనే జీవనం సాగిస్తున్నారని అన్నారు. మణిపూర్‌లో శాంతి, యథాపూర్వ పరిస్థితి నెలకొనేలా చూడటం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసినట్టు తెలిపారు.
"మణిపూర్‌లో ఇండియా కూటమి సైతం డిసెంబర్ 6న మీకు (ప్రధానికి) మూడు విజ్ఞప్తులు చేసింది. 2024 ముగిసేలోపు మణిపూర్‌ను సందర్శించాలని కోరాం. కానీ మీరు ఆపని చేయలేదు. అఖిల పక్ష నేతలతో ఢిల్లీలోని మీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయమని రిక్వెస్ట్ చేశాం. అది కూడా చేయలేదు. మణిపూర్ అంశాన్ని నేరుగా మీరే చూసుకోవాలని కోరాం. ఆ పని కూడా చేసినట్టు కనిపించడం లేదు. మా విజ్ఞప్తుల్లో ఒక్కటైనా పట్టించుకోకుంటే మీరు రాజధర్మాన్ని పాటించనట్టే అవుతుంది. రాజ్యాంగ తప్పిదం నుంచి మీరు తప్పించుకోలేరు" అని ఖర్గే ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**మణిపూర్‌లో తాజా హింస**

మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లా కాంగ్పోక్పిలో శుక్రవారంనాడు కొందరు ఎస్పీ కార్యాలయంలో మూకమ్మడి దాడికి దిగారు. సైబల్ గ్రామం నుంచి కేంద్ర బలగాలను ఉపసంహరిచడంలో ఎస్పీ కార్యాలయం విఫలమైందని ఆరోపిస్తూ జరిపిన ఈ దాడిలో ఎస్పీ గాయపడ్డారు. భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువైపులా పలువురు గాయపడ్డారు. సైబల్ గ్రామంలోని మహిళలపై డిసెంబర్ 31న భద్రతా బలగాలు లాఠీచార్జి చేశారని కుకీ సంస్థలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొందరు ఎస్పీ కార్యాలయంపై శుక్రవారం రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

# చైనా నుంచి మరో వైరస్



**బీజింగ్ :** కొవిడ్-19 (కరోనా) ఎంత పెద్ద విపత్తు తెచ్చిందో ప్రపంచం మరచిపోలేదు. 2019లో చైనా కేంద్రంగా ప్రారంభమైన కరోనా వ్యాప్తి, తీవ్రతను పెంచుకుంటూ పోయింది. ఎంతలా అంటే ప్రపంచంలోని మారుమూల, ఎడారి, సముద్రం ఇలా తేడా లేకుండా అంతటికీ వ్యాపించుకుంట వెళ్లింది. ఇది అంటు వ్యాధి, గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో లాక్ డౌన్ తప్పలేదు. దీంతో ప్రపంచం ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి మరో లాక్ డౌన్ ఇప్పుడు రాబోతోందా? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. చైనా కేంద్రంగా మరో వైరస్ విజృంభిస్తోంది. ఇది కూడా శ్వాసకోస వ్యాధులు తెచ్చిపెడుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ వైరస్ పేరు హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్‌ఎంపివి) శ్వాసకోశ వైరస్ అనేక ఆసియా దేశాలను పీడిస్తున్న ప్రాంతంలోని ఇతర ప్రాంతాల్లో వ్యాప్తి చెందడం గురించి ఆందోళన చెందుతున్నారు. చైనా ఆరోగ్య అధికారులు చెప్తున్న దాని ప్రకారం.. 'దేశంలోని ఉత్తర ప్రాంతాల్లో ఈ వైరస్ విస్తరిస్తోంది. వ్యాధి నియంత్రణ, నివారణ కోసం చైనీస్ సెంటర్ ఉత్తర చైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అన్ని వయసుల వారికి సోకే హెచ్‌ఎంపివి, పిల్లలలో సర్వసాధారణం, ఇది మరింత ప్రజారోగ్య సమస్యలను పెంచుతుంది. సోషల్ మీడియా నివేదికలు క్లిష్ట పరిస్థితిని వివరించినప్పటికీ, చైనా అధికారులు లేదంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దశలో అత్యవసర పరిస్థితిని ప్రకటించలేదు. 20 ఏళ్ల క్రితం కనుగొనబడిన ఈ వైరస్‌కు ఇంకా వ్యాక్సిన్ కనిపెట్టలేదు. ముఖ్యంగా వైరస్ దాదాపు రెండు దశాబ్దాలుగా తెలిసినప్పటికీ హెచ్‌ఎంపివికి ఎటువంటి వ్యాక్సిన్ కనిపెట్టలేదు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని, ప్రజారోగ్య మార్గదర్శకాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించడం, వ్యక్తిగత దూరం పాటించడం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.
చైనాలో ఈ ఫ్లూ వ్యాప్తిని ఆసియా అంతటా ఆరోగ్య నిపుణులు నిశితంగా గమనిస్తున్నారు. చైనా ఈ వైరస్ వ్యాప్తి నివారణకు కఠినమైన చర్యలను అమలు చేస్తుంది. హాంకాంగ్‌లో తక్కువ కేసులు నమోదయ్యాయి. జపాన్ ఆరోగ్య అధికారులు ఈ సమస్యపై వేగంగా స్పందించారు. జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం.. దేశ వ్యాప్తంగా 5 వేల ఆసుపత్రులు, క్లినిక్‌లలో డిసెంబర్ 15 వరకు వారంలో 94,259 ఫ్లూ రోగులు చికిత్స కోసం చేరారు. ప్రస్తుత సీజన్‌లో జపాన్‌లో కేసుల సంఖ్య 718,000కి చేరుకుంది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (చైనా అఆఅ) ప్రకారం.. న్యూమోవిరిడే, మెటాప్‌న్యూమో వైరస్ జాతికి చెందిన హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ (హెచ్‌ఎంపివి), ఒక ఎన్వలప్డ్ సింగిల్ స్ట్రాండెడ్ నెగటివ్-సెన్స్ ఖీఔం వైరస్. 2001లో తెలియని వ్యాధికారక కారకాల వల్ల శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు ఉన్న పిల్లల నాసోఫారింజియల్ ఆస్పిరేట్ శాంపిల్స్‌లో డచ్ వారు దీన్ని మొదటిసారిగా గుర్తించారు. సెరోలాజికల్ అధ్యయనాల ప్రకారం ఇది 60 సంవత్సరాలు ఉనికిలో ఉందని తేలింది,
పిల్లలు, రోగనిరోధక శక్తి లేని జనాభా, వృద్ధులు ఈ వ్యాధికి గురవుతారు. హెచ్‌ఎంపివితరచుగా సాధారణ జలుబు లక్షణాలను కలిగిస్తుంది, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాసలో గురక వంటివి లక్షణాలు. అయితే, కొన్నిసార్లు ఇది తీవ్రమైన సందర్భాల్లో బ్రోన్కైటిస్, న్యుమోనియాకు దారి తీస్తుంది. ఏవైనా వ్యాధులతో బాధపడే వారిలో హెచ్‌ఎంపివి సంక్రమణ మరణానికి దారితీయవచ్చు. 2021లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్‌లో ప్రచురించిన కథనం నుంచి వచ్చిన డేటా ఆధారంగా, ఐదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలలో తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్-సంబంధిత మరణాలల్లో ఒక శాతం హెచ్‌ఎంపివికి కారణమని చెప్పవచ్చు. ప్రస్తుతం, హెచ్‌ఎంపివిని అరికట్టేందుకు ఎలాంటి మందులు గానీ, టీకాలు గానీ లేవు. ఇక చికిత్స అంటే లక్షణాలను తగ్గించడంపై దృష్టి సారిస్తుం

# తమిళనాడులో ఘోర ప్రమాదం

**బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు..**
**ఆరుగురు సజీవదహనం**
**మంటల్లో చిక్కుకుని ఆరుగురు దుర్మరణం**
**శనివారం తెల్లవారుజామున ప్రమాదం**
**సాతూర్ కర్మాగారంలో భారీగా ఎగిసిపడిన మంటలు**



తమిళనాడు విరుదునగర్ జిల్లా చతుర్ సమీపంలోని పొమ్మియాపురంలో సాయినాథ్ బాణసంచా ఫ్యాక్టరీలో ఈరోజు (జనవరి 4న) భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈరోజు ఉదయం బాణాసంచా తయారీకి రసాయనాలు కలుపుతుండగా 9.40 గంటల సమయంలో రాపిడి కారణంగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు కారణంగా నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. ఆ గదుల్లో ఉన్న ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే కాలిపోయారు. పేలుడు సమాచారం అందుకున్న శివకాశి, చతుర్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే పనిలో నిమగ్నమయ్యాయి.

**నలుగురిపై కేసు నమోదు**

వాచక్కరపట్టి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొమ్మియాపురం గ్రామంలో సాయినాథ్ ఫైర్ వర్క్స్ పేరుతో బాలాజీ అనే వ్యక్తి పటాకుల ఫ్యాక్టరీని నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా.. నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సరైన భద్రత లేకుండా కార్మికులను పనిలో పెట్టుకోవడం వంటి 5 సెక్షన్ల కింద ఫ్యాక్టరీ యజమానులు బాలాజీ, శశిపాలన్, మేనేజర్ దాస్, ఫోర్‌మెన్ ప్రకాష్ సహా నలుగురిపై వచ్చకర పట్టి పోలీసులు కేసు నమోదు చేశారు. పటాకుల తయారీకి సంబంధించిన ముడిసరుకులను ఉంచిన గదిలోనే పేలుడు సంభవించినట్లు విచారణలో తేలింది. ఆ సమయంలో పలువురు పటాకుల తయారీలో నిమగ్నమై ఉండగా.. ఆ గదుల్లో పనిచేస్తున్న 6 మంది కూలీలు మృతి చెందారు. మరికొంతమంది గాయపడినట్లు సమాచారం.

**లక్షలాది మంది..**

విరుదునగర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో పటాకుల ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. దీని వల్ల లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే పటాకులు కూడా తయారు చేస్తున్నారు. దీంతో ఎప్పటికప్పుడు పేలుళ్లు జరుగుతూనే ఉన్నాయి. దీంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ఇదే పరిస్థితుల్లో చతుర్ సమీపంలోని అప్పయ్య నాయకన్‌పట్టి ప్రాంతంలో నిర్వహిస్తున్న సాయినాథ్ బాణసంచా ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. అగ్ని ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. అయితే శిథిలాలలో ఎవరైనా చిక్కుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. రెస్క్యూ టీమ్ ఇంకా సహాయక చర్యలు కొనసాగిస్తోంది.

## ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి



బీజేపీ కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రెండు పార్టీలూ కుమ్మక్కయ్యాయని వ్యాఖ్యానించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందంటూ ఆ రాష్ట్రానికి చెందిన కొందరు మహిళలు శనివారం కేజ్రీవాల్ నివాసం వద్ద ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ప్లకార్డులను ప్రదర్శిస్తూ కేజ్రీ, పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలపై స్పందించిన కేజ్రీవాల్.. కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. 'నా నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదు. ఆ రెండు పార్టీలకూ (బీజేపీ, కాంగ్రెస్) చెందిన వారే. పంజాబ్ ప్రజల మద్దతు మాకే ఉంది. మాపై వారికి పూర్తి విశ్వాసం ఉంది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌పై కలిసి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్-బీజేపీ అధికారికంగా ప్రకటించాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ పార్టీని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

## ఐఐటీ బాంబే కంప్యూటర్ ల్యాబ్‌కు నిప్పు.. కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్ ధ్వంసం




**ముంబై:** మహారాష్ట్రలోని ప్రతిష్టాత్మక ఐఐటీ బాంబేలోని కంప్యూటర్ ల్యాబ్‌కు గుర్తుతెలియని వ్యక్తి నిప్పుపెట్టాడు. ఈ నేపథ్యంలో అందులోని కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్, కుర్చీలు కాలిపోయాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. న్యూ ఇయర్ ఈవ్ అయిన డిసెంబర్ 31న ఈ సంఘటన జరిగింది. ఆ రోజు రాత్రి 7 గంటల సమయంలో పొవాయ్‌లోని ఐఐటీ బాంబేలో కంప్యూటర్ ల్యాబ్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడు. కిరోసిన్ పోసి ల్యాబ్‌కు నిప్పంటించి పారిపోయాడు. కాగా, పొగలు, మంటలు గమనించిన సెక్యూరిటీ గార్డు వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేశాడు. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ప్రొఫెసర్ త్యాగరాజన్, కంప్యూటర్ ల్యాబ్ హెడ్ ఏహెచ్ ప్రదీప్ కూడా అక్కడకు చేరుకున్నారు. ల్యాబ్‌లోకి వెళ్లి పరిశీలించారు. మరోవైపు గుర్తు తెలియని వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ సంఘటనలో ఆరు కంప్యూటర్లు, రెండు ఏసీలు, ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, నాలుగు కుర్చీలు కాలి ధ్వంసమైనట్లు గమనించారు. సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం



జమ్ము కశ్మీర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. బందిపూర్ జిల్లాలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని సదర్ కూట్ పాయెన్ సమీపంలోని ఓ వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. అప్రత్తమైన భద్రతా బలగాలు, పోలీసు సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కశ్మీర్ లోయలో ఇలా ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురి కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతేడాది డిసెంబర్ 24వ తేదీన పూంచ్ జిల్లాలో ఆర్మీ వాహనం అదుపుతప్పి 350 అడుగుల లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించగా.. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో ఎలాంటి ఉగ్రకోణం లేదని ఆర్మీ స్పష్టం చేసింది. అంతకుముందు నవంబర్ 4న రాజౌరి జిల్లాలో వాహనం స్కిడ్ అయి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయారు

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. బాలుడితో కలిసి పారిపోయిన పదేళ్ల బాలిక

**అహ్మదాబాద్:** పదేళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో బాలుడు పరిచయమయ్యాడు. వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు వెతికి వారిని పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. గుజరాత్‌లోని ఆరావళి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధన్సురా గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక ఐదో తరగతి చదువుతున్నది. తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్‌ను ఆమె వినియోగించింది. మరో గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడితో ఆ బాలికకు పరిచయం ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. కాగా, డిసెంబర్ 31న ఆ బాలిక, బాలుడు కలిసి తమ స్నేహితుల సహాయంతో ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఆందోళన చెందారు. కిడ్నాప్ అయినట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు బాలిక మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో పరిచయమైన బాలుడితో కలిసి వెళ్లినట్లు గ్రహించారు. వారి ఆచూకీని గుర్తించి పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. బాలిక తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఆ బాలుడితో ఆమెకు పరిచయమైందని పోలీసులు తెలిపారు. అయితే బాలిక తండ్రికి సోషల్ మీడియా గురించి ఏ మాత్రం అవగాహన లేదని వెల్లడించారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం




- దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..
- కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు...
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ బాబు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 04** హుజురాబాద్ ప్రాంతంలోని దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఆంజనేయ స్వామి తనకు ఎంతో ఇష్టమైన దైవమని, నూతన సంవత్సరంలో తొలి వేడుకగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కమిటీ చేత ఆలయ ఈవో సుధాకర్ చైర్మన్ గా కొలిపాక శంకర్,కమిటీ డైరెక్టర్ లుగా పున్నం చందర్,ప్రతాప నాగరాజు, బుసారపు శంకర్,మాచర్ల నరేష్,ఎర్ర మధులత,గాలిబ్ రాజేందర్ చే ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, వేములవాడ ఆలయంలాగానే ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే వాటికి కూడా కమిటీ నియామకం జరుగుతుందని అన్నారు.కొన్నేళ్లుగా పాలక వర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్ దేవాలయ పాలక వర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుదీరిందని,ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు పద్మశాలి నూతన కమిటీని

# సన్మానించిన మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ అతిథి గృహంలో టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆధ్వర్యంలో ఆలేరు మండల కమిటీతో పాటు టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఘనంగా సన్మానించారు. ఆలేరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామల సత్యనారాయణ ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు చింతకింది బలరాం గుండు బిక్షపతి ప్రధాన కార్యదర్శి అంకం రాజు కోశాధికారి అంకం మల్లేశం కార్యదర్శులు ఎలగందుల రామఋషి కుర్రి మార్కండేయ ప్రచార కార్యదర్శి ఎలగందుల సిద్దులు కార్యవర్గ సభ్యులు బేతి నరేందర్ రచ్చ ఆంజనేయులు చింతకింది నరసింహులు మదూరి యాదగిరి మదూరు పుండరీకం ఎలగందుల రాజు గౌరవ సలహాదారులు జనం టీవీ శంకర్ కటకం వెంకటేష్ సీత శ్రీహరి ఎలగందుల లక్ష్మీ నరసయ్య నోముల వాసుదేవ్ రచ్చ రాం నర్సయ్య లను సన్మానించారు టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు అందె రాములు ప్రధాన కార్యదర్శి ఎలగందుల వెంకటేశ్వర్లు కోశాధికారి సామల సత్యఋషి సహాయ కార్యదర్శి దాసి ఏసుఋషి డైరెక్టర్లు ఎలగందుల ఉమాఋషి ఎలగందుల విష్ణు చింతకింది రమేష్ గణపురం నరసింహులు ఎలగందుల వెంకటేశ్వర్లు ఎలగందుల నాగరాజు లను కూడా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనురాధ అనిల్ తో పాటు టంగుటూరు ఉప సర్పంచ్ నిలా రామన్న కేశవులు శ్రవణ్ శేఖర్ రమేష్ శ్రీను పద్మశాలి సంఘం జిల్లా నాయకులు బేతి రాములు బింగి నర్సింహులు పాశికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎస్టిఓ కార్యాలయంలో టీపీఆర్పీఏ క్యాలెండర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఉప కోశాధికారి కార్యాలయ ఆవరణలో ఆలేరు ఎస్టిఓ కట్ట శ్రీనివాసులు చేతుల మీదుగా టీఏపీఆర్పీఏ (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీని శనివారం ఆవిష్కరించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేస్తూ త్వరితగతిన పరిష్కరించేటట్లు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సివి రామనరసయ్య పీ మాధవ రెడ్డి జీ లక్ష్మీనారాయణ కే కిష్టయ్య వీ యాదగిరి బీ రాజమల్లయ్య అమర వెంకటయ్య జీ బాల్ రెడ్డి గుండు జగన్మోహన్ పీ విజయలక్ష్మి ఎండి అజిముద్దీన్ చింతకింది రామానుజం కళ్లెం సత్తయ్య పీ బిక్షపతి బీ రాజమల్లయ్య బుర్ర ఆంజనేయులు కే అంజయ్య పంగ జనార్ధన్ రెడ్డి ఉప కోశాధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అకౌంటెంట్ బత్తిని శ్రీనివాసులు సుజాత సత్యానందం సర్వేశ్వర్ విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్య లక్ష్మి కాలనీలో ఉరి వేసుకుని వివాహిత పద్మ ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీలో వాసముండే పద్మ(32)అనే వివాహిత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు


### ఆయిల్ ఫామ్ సాగుపై

# రైతులకు అవగాహన సదస్సు

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున జిల్లా ఉద్యాన శాఖ,లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవ ప్రసాద్ మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో ఇప్పటివరకు106 మంది రైతులు 520 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని కొత్తగా మరో 250 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట చేయాలనుకునే బీసీ జనరల్ రైతులకు తొంబై శాతం సబ్సిడీ, ఎస్సీ,ఎస్టి రైతులకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ ను పరికరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు అంతర్ పంటగా కోకో పంటను వేయడం వల్ల ఎకరానికి దాదాపు 2 లక్షల నికర ఆదాయం పొందవచ్చని అన్నారు. లోహియా కంపెనీ సలహాదారులు రంగనాయకులు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు. అదే విధంగా మండల ఉద్యాన అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు చేపడుతున్న రైతులు బొప్పాయి,అరటి సాగును,కూరగాయ పంటల సాగును అంతర్ పంటగా చేసిన వారికి సమీకృత ఉద్యాన మిషన్ ద్వారా సబ్సిడీ పొందవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో మెట్ పల్లి ఏడిఏ దండ రమేష్, మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈఓలు గజానంద్, లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ జనరల్ మేనేజర్ భరత్, రాజేష్, అన్వేష్, కంపెనీ ప్రతినిధులు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### స్థానిక పంచాయతీ ఎన్నికల్లో

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు మండలంలోని రాఘవ పేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి మంజూరైన నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ పత్రాలను సభ్యులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి బీజేపీ కార్యకర్త కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న నిధుల గురించి వివరించాలని కోరారు. అనంతరం మున్నూరు కాపు రైతు మిత్ర సంఘం సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బిజెపి మహిళా జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బైనా ప్రశాంత్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దేశెట్టి భూమేష్, శక్తి కేంద్రం ఇంచార్జి నిరంజన్, బూత్ అధ్యక్షులు దేశెట్టి కిరణ్, సూది దేవేందర్ , మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న పేట పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 04:** ఎల్లారెడ్డి పేట మండలం రాజన్న పేట ఎంపీపీఎస్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆహారం ఇంట్లో తయారు చేసుకొని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొని విద్యార్థులు తీసుకువచ్చిన వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బుగ్గ రామేశ్వర తండా వాసి దరావత్ తిరుపతి కి సిఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేత



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 04:** ఎల్లారెడ్డి పేట మండలంలోని బుగ్గ రాజేశ్వర తండా గ్రామంలో దరావత్ తిరుపతి కి మంజూరు అయిన 60 వేల రూపాయల సి ఏం ఆర్ ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ సీనియర్ యూత్ జిల్లా నాయకులు అజ్మీర తిరుపతి నాయక్ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో లబ్ది దారుని ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు ప్రస్తుత శాసనసభ్యులు కేటి ఆర్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు దేవేందర్ నాయక్ ,బాలు, రామల్ నాయక్ ,కలు నాయక్, రాములు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 04:** శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబాళాపురం తండాకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు బలరాం నాయక్ వినతిపత్రం అందజేశారు .ఎమ్మెల్యే మేఘా రెడ్డికి విన్నవిస్తూ కంబాళాపురం తండాను నూతన గ్రామ పంచాయతీ గా ఒక్కతాండాన్నే చేయాలని, తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న సంఘం పిఆర్టియు టిఎస్

- శ్రీరంగాపూర్ మండల పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు వసంతపురం రాజు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపూర్ ప్రతినిధి జనవరి 04:** మండల కేంద్రంలో పిఆర్టియు టిఎస్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలోని అతిథుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షుడు వసంతపురం రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న సంఘం పిఆర్టియు టిఎస్ అని, విద్యా రంగంలో వస్తున్న వివిధ సమస్యలపై పిఆర్టియు టిఎస్ ఎప్పటికప్పుడు పోరాటాలకు సిద్ధం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల విద్యాధికారి హనుమంతు,ఎస్సై రామకృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జగన్నాథ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్,మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు , భారాస నాయకులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్డీఓ ఉషారాణి కి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 04:** నర్సంపేట ఆర్డీఓ ఉషారాణి కి టీఎన్జీవో నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆర్డీఓ ఉషారాణి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో టీఎన్జీవో ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రజల మెప్పు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కడారి సురేష్ రెడ్డి కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్ యాకుబ్ పాషా పబ్లిక్ సెక్రటరీ కుసుమ శివ ఈసి మెంబర్ మీనా అరుణ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఏసియస్ ఏర్పాటు కై వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పునర్విభజనలో భాగంగా మండలంలోని మొగిలిపేట గ్రామంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కలిసిన వారిలో విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్, గోల్కొండ బాబ్జీ, బాలి మహేందర్ తదితరులు ఉన్నారు.

## జీవితంపై విరక్తి చెంది బండారి మోహన్ అనే వ్యక్తి ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** మండలంలోని ముత్యం పేట గ్రామానికి చెందిన బండారి మోహన్ (38) అను వ్యక్తి గత కొంత కాలంగా మద్యానికి బానిసై ఏటువంటి పని చేయకుండా ఉంటూ జీవితంపై విరక్తి చెంది శనివారం రోజున ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంటి ముందు రేకుల షెడ్డులో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తమ్ముడు బండారి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే రాజు తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట జనవరి 04:** శనివారం రోజున హైదరాబాద్ నారాయణగూడ లోని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీ నిధుల నుండి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు ల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరారు .ఈ విజ్ఞాపనపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ నిధుల నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర లు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ఓసిల పంపిణీ

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు



**షణ్ముఖ వెలుగు వీణ వంక ప్రతినిధి జనవరి 04:** వీణ వంక మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల సహకారంతో ఈ చెక్కులు మంజూరు అయ్యాయి మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఉప్పరవేన రంజిత్ సీఎంఆర్ఎఫ్ పథకం కింద (18,000), రూపాయల చెక్కును నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల శ్రీకాంత్ కు సీఎం ఆర్ఎఫ్ పథకం క్రింద (4,40,000) రూపాయల చెక్కును, పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మునిగాల స్వర్ణలత కు (9,00,000) రూపాయల ఎల్ ఓసి రాగ,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, చొక్కా రావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్, ప్రధాన కార్యదర్శి, చింతల హరీష్ రెడ్డి,కంకణాల జగదీశ్ రెడ్డి, మడ్డి అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి - రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**షణ్ముఖ వెలుగు సికింద్రాబాద్ సర్కిల్ ప్రతినిధి జనవరి 04:** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటీవల అసెంబ్లీలో చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతుగా మాట్లాడినందుకు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపే క్రమంలో, వారు మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ కల సాకారం అయ్యే అవకాశం ఉందని, గతంలో మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం వారి తనయుడు కిరణ్ కుమార్ గౌడ్ చేర్యాల డివిజన్ కోసం చేస్తున్న పోరాటం కోరిక మేరకు న్యాయం జరుగుతుందని వారు తెలుపుతూ అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలనలో చేర్యాల రెవెన్యూ డివిజన్ పరిశీలనలో ఉందని తెలిపారు.

## త్వరలోనే మల్లాపూర్ డివిజన్ ప్రజలకు

# అందుబాటులోకి మల్లాపూర్ థీమ్ పార్క్





పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి - కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 04 :** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదమైన థీమ్ పార్కు లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి పండుగ తరువాత థీమ్ పార్కు ను ప్రారంభించుకుందామని తెలిపారు, నియోజకవర్గంలో అత్యంత సుందరంగా తయారవుతున్న థీమ్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారి ఎఇ శ్రవంతి, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, పైళ్ల ప్రవీణ్, పద్మా రెడ్డి, దయాకర్ రెడ్డి, బుసాని రఘు, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, శీలం ప్రవీణ్, రఘు, భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు మల్లాపూర్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో

# కష్ట జీవుల రాజ్యం కోసం కడవరకు పోరాడుతాం

ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 04 :** అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో కష్ట జీవుల రాజ్యం తెచ్చేందుకు కడ వరకు పోరాడుతామని అదే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అనారోగ్యంతో అమరులైన రేబల్లే గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ మృత దేహంపై ఎం సిపిఐ (యు) జిల్లా డివిజన్ మండల నాయకత్వం పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎలకంటి చిన్న ఎల్లయ్య అనారోగ్యంతో చనిపోగా మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరుడు మహమ్మద్ యాకూబ్ ఎర్ర జెండా పట్టుకుని మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో నీతిగా నిజాయితీగా నిస్వార్థంగా ప్రజల కోసం పని చేసిన గొప్ప కార్యకర్త అని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ విధానాలను తూచా తప్పకుండా అమలు చేసి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన త్యాగధనుడని అనేక ఆటుపోట్లు ఎదురైన తుది శ్వాస విడిచే వరకు ఆశయ సాధన కోసం నిలబడ్డాడు అని అన్నారు. కష్ట కాలంలో పార్టీని కాపాడడం కోసం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిన కామ్రేడ్ యాకూబ్ మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అమరజీవి కామ్రేడ్ యాకుబ్ ఆశయ సాధనకు కార్యకర్తలు ప్రతిన బూని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ డివిజన్ నాయకులు బుడిమే సురేందర్ పెరబోయిన ఐలోని మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్ గీసపాక కొమురయ్య నాగెల్లి కొమురయ్య కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు తడక కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన - ఒడితెల ప్రణవ్ బాబు





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి జనవరి 04 :** హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వాళ్ళు జర్నలిస్టులు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే తెలంగాణ జర్నలిస్టు యూనియన్ పాత్రికేయ, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఒడితెల ప్రణవ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలా పూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డాక్టర్ గుండపు చరణ్ పటేల్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మౌటం కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, కమలా పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్ , సహాయ కార్యదర్శి ఎండి సందాని, సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్, కార్యవర్గ సభ్యులు డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, కిన్నెర వేణు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ రక్ష

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 04:** నిరుపేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ రక్షగా నిలుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల విలువ చేసే ఎల్ఓసీలను , సిఎం ఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ప్రమాద సమయాల్లో బాసటగా నిలుస్తూ ఆర్థిక స్థోమత సరిగా లేని కుటుంబాలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 04:** పెబ్బేరు పట్టణంలో ఎంఆర్ సి భవనంలో పీఆర్ టీయూ టీఎస్ క్యాలెండర్ ను స్థానిక ఎంఈఓ ఎస్.జయరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఎంఈఓ యస్.జయరాములు మాట్లాడుతూ...ఉపాధ్యాయుల సమస్యలే ప్రధాన ఎజెండాగా తీసుకొని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ సంఘం అని,ఉపాధ్యాయులు విద్యార్థుల,పాఠశాల శ్రేయస్సే తమ ప్రధాన లక్ష్యంగా భావించి చిత్తశుద్ధితో పనిచేస్తున్న సంఘం పిఆర్టియు టీఎస్ సంఘం అని పిఆర్టియు టీఎస్ సంఘాన్ని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విష్ణు వర్ధన్ రావు,గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి.నరసింహారావు,పెబ్బేరు మండల అధ్యక్షులు డి.చిన్న రాములు,ప్రధాన కార్యదర్శి బి.దుర్గాప్రసాద్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి నరసింహ గౌడ్, కే చంద్రశేఖర్ రెడ్డి,పి.శివశంకర్ యాదవ్,పి.మహేష్ నాయుడు,



రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ వర్ధన్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి షర్మిష్ఠ దేవి,రాష్ట్ర కార్యదర్శి దయానంద్,మహిళా కార్యదర్శి సుమతి, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు వి.రాజు,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం నారాయణ, ప్రాథమిక సభ్యులు కృష్ణయ్య గౌడ్, రాఘవేంద్ర సాగర్, పావని మహమూద్ పాషా, తిరుపతి,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## సమయ పాలన పాటించని
# అధికారులు..దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

- వచ్చిందే టైం..చేసిందే డ్యూటీ..! అడిగేది ఎవరు
- ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం లేదా..? కాదా..?
- ఆడిందే ఆట పాడిందే పాట గంటల తరబడి సెల్ ఫోన్ సంభాషణలు
- రియల్ స్టేట్ బిజినెస్ తదితర వ్యాపారం కోసమే అధిక టైం కేటాయింపు
- ప్రభుత్వ ఉద్యోగం అంటేనే టైం పాస్ సా.. ??
- ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న ప్రభుత్వ ఉద్యోగులు
- లక్షల లో నిరుద్యోగులు ఉద్యోగుల కోసం ఎదురుచూపులు
- సమయపాలన పాటించని అధికారులపై సస్పెండ్ చేయాలి
- మేధావులు ప్రజాసంఘాలు మండలం ప్రజలు డిమాండ్







**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 04** వనపర్తి జిల్లా మదనా పురం మండలంలో వివిధ కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరౌతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు సమయానికి రావాల్సింది పోయి మాదే ఆఫీస్ మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అని ఉదయం 11 గంటల సమయం అవుతున్నా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఉదయం 10.30, 11 గంటలు అవుతున్నా వివిధ కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మండలంలో ఉండే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే అధికారులు సమయపాలన పాటించక పోవడం పట్ల వివిధ పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.. ఏమాత్రం సమయ పాలన పాటించడం లేదని ఉదయం వారికి యిష్టం వచ్చినప్పుడు రావడం.మధ్యాహ్నం మూడు గంటలకే విధులకు డుమ్మా కొట్టి ఇళ్లకు వెళ్లి పోతున్నారని అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు యిబ్బంది పడుతున్నారని పలువురు బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వడం కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా లేక పోవడం ఆశ్చర్యం. కార్యాలయాలకు తాళం వేసి ఉండడం పట్ల పలువురు మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే విధులు నిర్వహణలో సిబ్బంది చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థం అవుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన పలు గ్రామాల ప్రజలు రైతులు చేసేదేమీ లేక ఎప్పుడు వస్తారో అంటూ కొండల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తూ కూర్చోక తప్పడం లేదని నిరాశతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం పనిచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుంటే ఇక్కడి అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడిందని మేధావులు ప్రజా సంఘాలు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ టైము సెల్ ఫోన్ లో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం తదితర వ్యాపారాల పనులకే చాలా అధికంగా సమయం కేటాయిస్తున్నారని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వివిధ శాఖల సిబ్బంది సమయ పాలన పాటించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ అధికారుల
# పనితీరు తో అవస్థలు పడుతున్న అన్నదాతలు

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జనవరి 04 :**పంట రికార్డు నమోదు ప్రక్రియలో లోపాల వల్ల పండించిన పంట అమ్ముకోవడానికి ఆగమవుతున్న రైతున్నలు సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్తే అప్పుడు మేము డ్యూటీలో లేము వేరే వాళ్ళు ఉన్నారు అని చెప్తున్న వైనం మా పంట రికార్డులలో తప్పుగా నమోదు అయింది అని రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే టోకెన్ ఇస్తామని చెప్పడం ఆ టోకెన్ ను మేము తీసుకోమని వేరే మిల్లుకు వెళ్ళమని మిల్లు సిబ్బంది నిరాకరించడం జరుగుతున్నది. గ్రామ స్థాయిలలో రైతులకు అందుబాటులో ఉంటూ వేసిన పంట రికార్డులలో నమోదు చేయాల్సిన వ్యవసాయ ఏఈఓ అధికారులు రైతుల పంట పరిశీలన చేయకుండా తమ ఇష్టానుసారంగా రికార్డులలో పంట నమోదు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు మరిపెడ మండలంలో చోటు చేసుకుంటున్నాయి మరిపెడ మండల పరిధిలో గల కొన్ని గ్రామాలలో అగ్రికల్చర్ ఆఫీసర్ల పనితీరు తో అన్నదాతలు పత్తి మిల్లుల ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది రైతును సంప్రదించకుండా నే సదస్సులు నిర్వహించకుండానే మరిపెడ మండల అగ్రికల్చర్ ఆఫీసులోకి వచ్చి లేదా గ్రామాలలో రైతు వేదికల్లో కూర్చొని రైతులను



సంప్రదించకుండా వారికి నచ్చిన విధంగా రైతు ఏ పంట వేశాడో రైతులను అడగకుండా వారి సొంత నిర్ణయాలతో పత్తి వేసిన రైతులను వరి అని మరియు ఇతర పంటల పేర్లు నమోదు చేయడం వల్ల పత్తి మిల్లులకు వచ్చిన రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుంది ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తమ పరిస్థితి అర్థం చేసుకొని ఒక పరిష్కారం చూపాలని సంబంధిత రైతులు కోరుతున్నారు

## సృజన హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 04:** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కూన శ్రీనివాస్ గౌడ్ ల చేతుల మీదుగా సృజన హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం నియోజవర్గం యువజన నాయకులు, పార్టీ శ్రేణులు, పలువురు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరియు ప్రభుత్వ పథకాలు ప్రజల్లో చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి ఈగ ఆంజనేయులు ముదిరాజ్ పెద్ద అంజి, ఈ శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, యాదగిరి రెడ్డి, కొలన్ శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జిమ్ వేణు, శ్రీశైలం యాదవ్, పాండు యాదవ్, దయాకర్, బాబు, లక్ష్మణ్ మరియు డాక్టర్ చెన్నకేశవులు, అడ్మిన్ చైతన్య మరియు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్ ప్రారంభానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానించిన రైల్వే అధికారులు



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 04 :** ఈ నెల 6 వ తేదీ సోమవారం రోజున ప్రారంభం కానున్న చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్ కు రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన రైల్వే అధికారులు, అనంతరం రైల్వే అధికారులతో చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్ గురించి దాని పని విధానం గురించి టెర్మినల్ యొక్క ప్రాధాన్యత భవిష్యత్ కార్యాచరణ ల గురించి రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులతో పాటు స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి ప్రణాళికా ఉపాధ్యక్షుడు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోవింద్ నాయుడు





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 04 :** హైదరాబాదులోని అత్తాపూర్ లో నివాసముంటున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కావలి గోవిందు నాయుడు ఈ కార్యక్రమంలో వీఆర్వో ల సంఘం ఉపాధ్యక్షులు వరదరాజు లు వీఆర్ఏ సంఘం సభ్యులు విజయ్ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్ల పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 04:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధిలో వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ దగ్గర కొత్తగా వేస్తున్న సిసి రోడ్ల పనులను పరిశీలించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేకుండా ఎటువంటి అలసత్వం జరగకుండా రోడ్లు వేయాలని కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి:ఎస్సై సంతోష్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జనవరి 04:** వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమ పైన ఆధారపడిన కుటుంబ సభ్యుల క్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గంద్ర సంతోష్ అన్నారు శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు రోజు రోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రత పై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారి పైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు

ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య, కానిస్టేబుల్స్ స్వామి సందీప్, వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మూడు కేటగిరీలుగా అక్రిడిటేషన్లు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 04 :** రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు మూడు కేటగిరీలుగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని అక్రిడిటేషన్స్ గైడ్ లైన్స్ పై ఏర్పాటైన కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ రిపోర్టు ను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ హరీశ్ గురువారం సెక్రటేరియెట్ లో అందజేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని కమిషనర్ ను మంత్రి పొంగులేటి ఆదేశించారు. వర్కింగ్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల జారీకి ప్రస్తుత గైడ్ లైన్స్ ను పరిశీలించి, కొత్త గైడ్ లైన్స్ ఖరారు చేయడానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ గా కమిషనర్ హరీశ్ మెంబర్ కన్వీనర్ గా గత అక్టోబర్ లో సమాచార శాఖ కమిటీ ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి కమిటీ పలుమార్లు సమావేశమై, తాజా గైడ్ లైన్స్ రూపొందించింది. కాగా ఈ కమిటీలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్, వీ6 న్యూస్ సీఈవో అంకం రవి, హిందూ పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫొటో గ్రాఫర్ నరహరి తదితరులు ఉన్నారు.

## ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల బహిరంగ సభను విజయవంతం చేయండి

అడ్డ గూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సూరారం రాజు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 04:** ఫిబ్రవరి 7 న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల బహిరంగ సభను విజయవంతం చేయాలని అడ్డ గూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సూరారం రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా మాదిగ కళా మండలి అధ్యక్షులు అందీప్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి చిప్పలపల్లి మహేష్, వంగూరు నరేష్ లు హాజరై మాదిగ కళా మండలి మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్,ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్,ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్, కార్యదర్శిగా బోడ యాదగిరి, కోశాధికారిగా చిప్పలపల్లి తేజ,సంయుక్త కార్యదర్శిగా ఊడుగు మల్లేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్,ఉపాధ్యక్షులు మందుల జానీ, రాకేష్,సతీష్ వెంకటయ్య, నరేందర్, కృష్ణ,సుధాకర్, ప్రభాకర్, సైదులు ,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ నుంచి మోత్కూర్ కు బస్సులు నడపాలని ఎంపీ కి వినతిపత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 04:** నకిరేకల్ నుంచి మోత్కూర్ వరకు బస్సులు నడపాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ లకు వినతి పత్రం అందజేశారు.

మానాయికుంట గురజాల మూసి నది వంతెన పై ఎలాంటి రవాణా సౌకర్యాలు లేక అడ్డ గూడూరు శాలి గౌరారం మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ లకు విన్నవించారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా మాట్లాడుతూ ఆర్టీసీ ఎండి సజ్జనార్ తో మాట్లాడి వెంటనే బస్సు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారని, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు శివ, చరణ్ మానాయికుంట గురుజాల గ్రామస్థులు చిప్పలపల్లి బన్నీ గూని వెంకటయ్య , అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# మంజాపై ఉక్కు పాదం

**వరంగల్ :** నిషేధిత మాంజా దారం విక్రయిస్తున్న వ్యాపారులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. చైనా మాంజాను విక్రయిస్తుండటం వల్ల పక్షులకే కాకుండా మనుషులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా నిబంధనలకు విరుద్ధంగా మాంజా అమ్ముతున్న వ్యాపారులపై పోలీసులు నిఘా పెట్టారు.వరంగల్ సెంట్రల్ జోన్ కాజీపేట పీఎస్ పరిధిలో శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కాజీపేట విష్ణుపురి కాలనీలో గాలి పటాలు, చైనా మాంజా బిజినెస్ చేస్తున్న శనిగరపు అరవింద్, ఎండీ ఇస్సాక్, మంద శ్రీనాథ్, ఎండీ సాల్మన్ అనే నలుగురు వ్యాపారులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తంగా రూ.2.30 లక్షల విలువైన 115 బండిళ్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మాంజా దారం బండిళ్లను కాజీపేట పోలీసులకు అప్పగించారు.సంక్రాంతి పండుగ సమయంలో సరదాగా ఎగురవేసే గాలి పటాలు.. జనాల ప్రాణాలు తీస్తున్నాయి. సాధారణ దారాలకు బదులు మార్కెట్లో చైనా మాంజా లభిస్తుండటంతో చాలామంది దానినే ఉపయోగిస్తున్నారు. నైలాన్, సింథటిక్ దారానికి ప్లాస్టిక్ పొడి పూసి మాంజాను తయారు చేస్తున్నారు. గాలి పటాలను ఎగురవేసే సమయంలో ఇతరుల పతంగుల దారాలను తెంపడం ఈ మాంజా దారంతో ఈజీ అవుతుంది. దీంతో చాలామంది ఈ చైనా మాంజానే వినియోగించేందుకు ఇష్టపడుతున్నారు.కానీ దాని వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. పతంగి తెగిన తరువాత గాలిలో వేలాడుతున్న మాంజా రోడ్లపై వెళ్లే ప్రజలకు చుట్టుకుని గాయాల పాలవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో మాంజా అమ్మకాన్ని రాష్ట్రంలో నిషేధించారు. దిగుమతి చాలా వరకు ఆగిపోగా.. మాంజాకు ఉన్న డిమాండ్‌తో కొంతమంది ఇక్కడే తయారు చేస్తున్నారు. ఫలితంగా మార్కెట్లో మాంజా అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.మాంజా దారంతో పక్షులతో పాటు ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్నాయి.



పతంగుల పండుగ స్టార్ట్ కాకముందే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వివిధ ఘటనలు మాంజా ఎంత డేంజర్ అనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కొద్దిరోజుల కిందట జనగామ జిల్లాకు చెందిన పదేళ్ల బాలుడు వీక్షిత్.. తల్లిదండ్రులతో కలిసి బైక్‌పై వెళ్తుండగా గొంతు భాగంలో మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రాణాలు దక్కించుకున్నాడు.ఆ తరువాత బచ్చన్నపేటకు చెందిన సనత్‌కుమార్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బండిపై వెళుతుండగా.. మాంజా తగిలి సనత్ కుమార్ గొంతుకు తీవ్ర గాయమైంది. బైక్ అదుపు తప్పి కింద పడటంతో మిగతా ఇద్దరు స్నేహితులు గాయపడ్డారు. జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో కూడా ఇటీవల మాంజా తగిలి నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిలో పదేళ్ల బాలుడు కూడా ఉన్నాడు.రెండు రోజుల కిందట చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువ కృష్ణారావు.. తన ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వెళుతున్నారు. మాంజా గొంతుకు చుట్టుకుని వాయునాళం 75 శాతం వరకు తెలిగిపోయింది. మరో చేతితో మాంజా దారాన్ని పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ చేతి వేళ్లకు కూడా గాయాలై తీవ్ర రక్త స్రావమైంది. రెండు రోజుల కిందట షాద్‌నగర్‌కు చెందిన రంగనాథ్, తన భార్యతో కలిసి ముచ్చింతల్ వైపు నుంచి వస్తున్నారు. మాంజా కారణంగా రంగనాథ్ గొంతు కొంతమేర కోసుకుపోయింది. దాన్ని తొలగించే క్రమంలో రంగనాథ్ భార్య చేతులకు కూడా గాయాలు అయ్యాయి.రంగారెడ్డి జిల్లాలో గురువారం బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలకు మాంజా దారం చుట్టు కోవడంతో.. వాళ్లిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇలా మాంజాతో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా.. దానిని అరికట్టే విషయంలో అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# చంపేస్తున్న చలి

**హైదరాబాద్ :** తెలంగాణలో రోజురోజుకి చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని వాతావరణశాఖ చెప్పింది. గతేడాది కంటే ఈసారి ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా పడిపోతున్నాయని అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే రెండు రోజుల నుంచి తెలంగాణలో ఉన్నట్లుండి చలి విపరీతంగా పెరుగుతుంది. రాబోయే రోజుల్లో దక్షిణాది జిల్లాల కంటే ఉత్తరాదిలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వివరించారు. తెలంగాణలో శీతాకాలం మొదలు సాధారణ స్థాయి కంటే చలి తీవ్రత చాలా ఎక్కువే ఉందని ఆయన వివరించారు. సాధారణ ఉష్ణోగ్రతలు చూసుకుంటే ఆదిలాబాద్లో 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీల దిగువకు పడిపోయాయి. అలా అన్ని జిల్లాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు నమోదు అవుతున్నట్లు చెప్పారు.రోజుల్లో తెలంగాణలోని ఉత్తరాది జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత భారీగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ మూడు జిల్లాలో ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతి సమయంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తున్నాయని, దాని ప్రభావంతోనే గత రెండు రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగినట్లు వాతావరణ శాఖ అధికారి చెప్పారు.ఈశాన్య గాలులతో పాటు రాష్ట్రంపై తూర్పు గాలుల ప్రభావం కూడా ఉందన్నారు. ఈ గాలుల కారణంగా ఉదయం వేళ దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం బాగా ఉందని చెప్పారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రతో పాటు పొగ మంచు ఎక్కువగా కురవనున్నట్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్లో సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువ నమోదు అవుతున్నాయి. రానున్న



మూడు రోజులు కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు.రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోయాయి. అత్యంత కనిష్ఠంగా కుమురంభీం జిల్లా సిర్పూర్, గిన్నెదారిలో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 7.7, కుమురంభీం జిల్లా తిర్యానీలో 7.9, ఆల్గోల్‌లో 7.6 డిగ్రీలు,వికారాబాద్ జిల్లా మోరీన్‌పేటలో 7.3 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.9 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ఆదిలాబాద్ జిల్లా బేలలో 7.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆర్లీలో 7.2, , ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్‌లో అత్యంత కనిష్ఠంగా హెచ్సీయూ, బీహెచ్ఐఎల్ 8.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరామ్‌పల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# ఆరాం ఘర్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు హైదరాబాద్ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే.. ఆరాంఘర్– బహదూర్‌పురా మధ్య ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను తగ్గిస్తుందని అంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం అయితే.. కొన్ని సంవత్సరాలుగా ఉన్న గుంతల రోడ్డు నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. మొదట డిసెంబర్ 3, 2024న ప్రారంభించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించాలని అనుకున్న తర్వాత.. వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు అనేది ఇంకా ప్రకటించలేదు. ఈ ఫ్లైఓవర్ 4.04 కిలోమీటర్లు ఉంది. ఇది హైదరాబాద్‌లోని రెండో పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఆరు లేన్లలో దీన్ని నిర్మించారు. రెండు వైపులా రాకపోకలు



సాగించవచ్చు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన తర్వాత.. హైదరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. ముఖ్యంగా ఆరాంఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివ్రాంపల్లి, హసన్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం నగర అభివృద్ధికి ఒక నిదర్శనం అని అధికారులు చెబుతున్నారు. ఇది నగరాన్ని ఆధునికంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా నిర్మించారు


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com